క్లుప్తంగా

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల పెంపు



దూబగుంట్లలో ఇంకుడుగుంతను ప్రారంభిస్తున్న ఏపీఓ, నాయకులు

పామూరు: ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతల నిర్మాణానికి మొగ్గుచూపాలని ఏపీఓ బి.మాల్యాద్రి అన్నారు. మండలంలోని దూబగుంట్లలో నూతనంగా ఏర్పాటుచేసిన ఇంకుడుగుంతను వారు ప్రారంభించారు. ఏపీఓ మాల్యాద్రి మాట్లాడుతూ ఇంకుడు గుంతలతో ఇంట్లోని వృథా నీరు రోడ్లపైకి పోకుండా చేసి పారిశుధ్యాన్ని పరిరక్షించడంతో పాటు నీరు భూమిలోకి ఇంకడంవల్ల భూగర్భజలాలు పెరుతుతాయన్నారు. పీఎస్ నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

అగ్నాస్త్రంతో పురుగుల నివారణ



అగ్నాస్త్రం తయారీని రైతులకు వివరిస్తున్న యూనిట్ ఇంచార్జి రంజిత్ కుమార్

కొండపి: అగ్నాస్త్రంతో పురుగులకు నివారించవచ్చని యూనిట్ ఇంచార్జ్ రంజిత్ కుమార్ అన్నారు. మండలంలోని పెరిదేపి యూనిట్లోని అనకర్లపూడిలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సాధికారిక సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగంలో పంటలకు హాని చేసే పురుగులను నివారించడానికి అగ్నాస్త్రం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం రైతులకు కషాయం తయారీని వివరించారు. ఐసీఆర్పీ సుజాత రైతులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు అందజేత



విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్న ఎంఈఓలు

పీసీపల్లి: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ లో దివ్యాంగ పిల్లలకు ఉపకార వేతనాలను శనివారం ఎంఈఓ లు సంజీవ్, శ్రీనివాస చారి చేతుల మీదుగా అందజేశారు. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు వారి ఆర్థిక అభివృద్ధికి మెరుగుపడేందుకు ప్రభుత్వం ఈ ప్రోత్సాహకం అందజేస్తుందన్నారు. ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఐఆర్టీ నాగేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిక్షణతో మెరుగైన ఫలితాలు



ఉపాధ్యాయులకు శిక్షణనిస్తున్న ఎంఈఓ కొండారెడ్డి

సీఎస్‌పురం(పామూరు): క్లస్టర్ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలతో మెరుగైన ఫలితాలు సాధ్యమని ఎంఈఓలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి అన్నారు. సీఎస్‌పురం, శీలంవారిపల్లె, అంబవరం, సి.నాగులవరం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల్లో శనివారం క్లస్టర్ స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా బోధనా సామర్థ్యం పెంపుపై ఆర్పీలు శిక్షణనిచ్చారు.

50 మందికి వైద్య పరీక్షలు



కోటతిప్పలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సందీప్

హనుమంతునిపాడు: మండల పరిధిలోని కోటతిప్పలో శనివారం 104 వాహనం ద్వారా 50 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ముందుగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇంటింటికి తిరిగి వైద్య పరీక్షలు చేశారు. శిబిరంలో బీపీ, సుగర్, జ్వరం, జలుబు, దగ్గు వ్యాధులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలకు రక్త పరీక్షలు చేశారు. డాక్టర్ సందీప్ కుమార్, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ.8.26 లక్షలు

వలేటివారిపాలెం: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన శనివారం ఒక్క రోజు ఆదాయం రూ.8.26 లక్షలు వచ్చినట్లు ఉప కమిషనర్ సాగర్‌బాబు తెలిపారు. అష్టోత్తరం రూ.5,800, కుంకుమార్చన రూ.18,680, వివాహాలు రూ.9,000, తలనీలాలు రూ.25,900, వాహన పూజలు రూ.2,940, ప్రత్యేక దర్శనం రూ.2.13 లక్షలు, రూము అద్దెలు రూ.26,490, లడ్డూ ప్రసాదాలు రూ.1.92 లక్షలు, అన్నదానం రూ.3.25 లక్షలు మరికొంత ఇతర ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్ తెలిపారు.

అడిగేదెవరు..ఆక్రమించేద్దాం..!



ఆక్రమణకు గురైన కుమ్మరి కుంట



వావిలేటిపాడు నుంచి ఎల్లికాలువకు వెళ్లే డొంక రోడ్డు

- ఆక్రమణలో కుంటలు, డొంకలు
- ఆక్రమణలో కుమ్మరి కుంట
- కుంచించుకుపోతున్న పొలాలకు వెళ్లే డొంకలు
- వర్షాకాలం సరైన రోడ్డు లేక పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు

జరుగుమల్లి(సింగరాయకొండ):

జరుగుమల్లి మండలం వావిలేటిపాటు పంచాయతీలోని కుమ్మరి కుంట, పొలాలకు వెళ్లే డొంకలు ఆక్రమణకు గురవడం పట్ల రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి పక్కనే ఉన్న కుమ్మరి కుంట సుమారు 5 ఎకరాల ఉండగా ప్రస్తుతం సుమారు 3 ఎకరాలకు కుచించుకుపోయిందని, కుంటను సర్వే చేస్తే ఎంత మేరకు ఆక్రమణకు గురైందో తెలుస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ కుంట కింద పొలాలు సాగు చేస్తున్నామని, తాగునీటి అవసరాలకు కూడా ఈ కుంట ఎంతో ఉపయోగకరంగా ఉందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు.

ఆక్రమణలో డొంక రోడ్లు..

వావిలేటిపాడు గ్రామం నుంచి పొలాలకు వెళ్లే డొంక రోడ్లు ఆక్రమణకు గురయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో డొంక రోడ్డు సుమారు 35 నుంచి 50 అడుగులు ఉండాల్సి ఉండగా కేవలం 10 నుంచి 15 అడుగులు మాత్రమే ఉంది. ప్రస్తుతం పొలాలకు వెళ్లేందుకు ట్రాక్టరు దారి మాత్రమే ఉందని దీంతో ఎదురుగా వచ్చే వాహనాలను తప్పుకోవాలంటే ఇబ్బందిగా ఉందని రైతులు వాపోతున్నారు. చవుడు నేల కావడంతో వర్షాలు కురిసినప్పుడు ఈ డొంక మార్గం గుండా వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుందన్నారు. ముఖ్యంగా ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి గండిపోయే డొంక, ఎల్లికాలువ డొంక, అడ్డాకు పోయే డొంక, ఇటుక బట్టీల నుంచి కె బిట్రగుంట ఎల్లికాలువ డొంకతో పాటు మరో అయిదు డొంకలు కూడా ఉన్నాయని, వీటన్నింటిని ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు. ఆక్రమణలు తొలస్తే పంట పండించుకోవాలన్నా, పండిన పంటను ఇంటికి చేర్చుకోవాలన్నా ఎంతో సౌకర్యంగా ఉంటుందని, ప్రభుత్వం ఆక్రమణలు తొలగించి రోడ్లను అభివృద్ధి చేయాలని



అధ్వానంగా వావిలేటిపాడు-జమ్ములపాలెం రహదారి

ఆక్రమణలు తొలగించాలి:



గ్రామ పరిధిలోని డొంకరోడ్లు ఆక్రమణలు గురయ్యాయి. ఈ మార్గంలో వర్షాకాలంలో వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఈ డొంక ఆక్రమణలు తొలగించి రోడ్డు అభివృద్ధి చేయాలని రెవెన్యూ అధికారులను ఎన్ని సార్లు సర్వే చేయమన్నా పట్టించుకోవడం లేదు. డొంక రోడ్ల ఆక్రమణలు తొలగించి అభివృద్ధి చేస్తే రైతాంగానికి ఎంతో అనుకూలంగా ఉంటుంది.

పాలేటి రవి, మాజీ సర్పంచ్, వావిలేటిపాడు

స్వచ్ఛతతోనే వ్యాధులు దూరం



కనిగిరిలో స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



సోమరాజుపల్లి పంచాయతీ టీపీనగర్‌లో చెత్త కుప్పలు తొలగిస్తున్న పారిశుధ్య కార్మికులు



భైరవకోనలో ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరిస్తున్న అటవీ సిబ్బంది



పామూరులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



హెచ్‌ఎంపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కనిగిరి రూరల్(హనుమంతునిపాడు): స్వచ్ఛతతోనే వ్యాధులు దూరమవుతాయని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరిసింహారెడ్డి అన్నారు. కనిగిరి జూనియర్ కాలేజీలో శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర మన అందరి బాధ్యతగా తీసుకొని పరిసరాలు శుభ్రంగా ఉంచేటట్లు చూడాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షయ, పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, నాయకులు ఎస్ బ్రహ్మారెడ్డి, తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పామూరు: స్వచ్ఛ గ్రామాల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డీఎల్‌డీఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ బొలినేని సురేష్ అన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కందుకూరు రోడ్డులోని ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సచివాలయ సిబ్బంది పెండింగ్లో ఉన్న సర్వేలన్నీ సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఎంపీడీఓ బొలినేని సురేష్, ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్, పీఎస్ జి.వి.అరవింద, రత్నకుమార్, వెలుగు సీసీ సరళ, శ్రీను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు మని దరిచేరవని ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు, మెడికల్ ఆఫీసర్ దార్ల సందీప్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో భాగంగా రోడ్లు శుభ్రంచేశారు. ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పీహెచ్ వద్ద చెత్త చెదారం, కాగితాలు, పిచ్చి చెట్లు తొలగించారు. పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య సిబ్బంది, ఎంపీడీఓ,తహసీల్దార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సింగరాయకొండ: ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకుని స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌కు కృషి చేయాలని సోమరాజుపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్‌లో భాగంగా సోమరాజుపల్లి పంచాయతీ కార్యాలయంలో వార్డు మెంబర్లు, ప్రజలతో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ పరిధిలోని టీపీనగర్‌లో పారిశుధ్యకార్మికులు చెత్త కుప్పలను తొలగించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు, సిబ్బంది పరసరాలను స్వయంగా శుభ్రంగా చేసి ప్రతిజ్ఞ చేశారు. శ్రీవిద్యానికేతన్ విద్యార్థులు పాకల బీచ్‌లో చెత్తను ఏరివేసి తగలబెట్టారు.

సీఎస్‌పురం(పామూరు): ప్లాస్టిక్ రహిత పుణ్యక్షేత్రాల కోసం ప్రజలు సహకరించాలని ఎఫ్‌ఆర్‌ఓ టి.ఉమామహేశ్వరరావు అన్నారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనం శనివారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టి ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించారు. ఈసందర్భంగా ఎఫ్‌ఆర్‌ఓ మాట్లాడుతూ క్షేత్రాలకు వచ్చే వారు స్టీల్‌బాటిల్స్, రాగి బాటిల్స్‌తో నీరు తెచ్చుకోవాలన్నారు. ప్లాస్టిక్ గ్లాసుల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. వీటిని వాడటం ద్వారా అటవీప్రాంతంలో కూడా పారిశుధ్య సమస్య ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ముప్పాళ్ల శ్యాంసుందర్‌రాజు, ఎస్ఎస్ఓలు అలీమ్, వెంకటేశ్వర్లు, బీట్ ఆఫీసర్లు డి.బ్రహ్మం, సీహెచ్.మృదులభారతి, ఏకేవి కిషోర్, కేశవ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీరు, పారిశుధ్య సమస్యలు పరిష్కరించండి

సింగరాయకొండ: వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ డి.జయమణి అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కట్టా శోభారాణి అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ టి.రవి మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలు తన దృష్టికి తీసుకుని వస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. మొదట సమావేశంలో కోరం లేకపోవడంతో ఆలస్యంగా ప్రారంభమైంది. చివరికి కోరం రావడంతో మధ్యాహ్నం 12 గంటలకు ఆలస్యంగా సమావేశం ప్రారంభమైంది.



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ రవి

ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

టంగుటూరు: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని మర్లపాడు ఉన్నత పాఠశాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించి, 100 రోజుల ప్రణాళిక ఎలా అమలు చేస్తున్నారో ఉపాధ్యాయులతో సమీక్షించారు. పీఎంశ్రీ పనులను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఈ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడ రెండవ తరగతి విద్యార్థులు 20 ఎక్కాలు



మర్లపాడు పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ కిరణ్

చెప్పడంతో ఉపాధ్యాయులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు నరసరాజు, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

పొన్నలూరు: అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపర చర్యలు తీసుకుంటామని ఎస్సై అనుక్ హెచ్చరించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో శనివారం రాత్రి పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు, నేరాలను అరికట్టేందుకు అనుమానితులపై నిఘా ఉంచుతున్నామన్నారు. అలాగే కార్లు, బైక్‌లు ఇతర వాహనాల్లో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం తరలించకుండా ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ముఖ్యంగా ప్రజల్లో శాంత్రి భద్రతలపై నమ్మకం కలిగిలా రాత్రిళ్ల సమయంలో గస్తీ తిరుగుతున్నారన్నారు.



పొన్నలూరులో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై అనుక్

చట్ట వ్యతిరేక పనులకు ఎవరు పాల్పడినా వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

గురుకులాల్లో ప్రవేశ పరీక్ష

టంగుటూరు: మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో 5,7,8,9 తరగతుల్లో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కన్వీనర్ స్రవంతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కొండపి టంగుటూరు(బాలురు), టంగుటూరు (బాలికలు), మార్కాపురం(బాలికలు), కనిగిరి(బాలికలు), యర్రగొండపాలెం (బాలురు) లో ఉన్న గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో పూర్తి సీట్లు, 6,7,8,9 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీ చేసేందుకు పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు 2025-2026 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదివి ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు కొండపి టంగుటూరు బాలురు ఫోన్ నెంబర్ 9676246120, టంగుటూరు బాలికలు ఫోన్ నంబర్ 9703175895, మార్కాపురం బాలికల ఫోన్ నంబర్ 7702411446, యర్రగొండపాలెం బాలురు ఫోన్ నంబర్ 7286969849, కనిగిరి బాలికలు బాలికలు 9985013205 నంబర్లను సంప్రదించాలని కోరారు.

అట్రాసిటీ కేసుపై విచారణ



వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ

పీసీపల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో నమోదైన అట్రాసిటీ కేసుపై డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ విచారణ చేపట్టారు. గ్రామంలో రెండు ప్రాంతాల్లో జరిగిన గొడవ గురించి స్థానికులను అడిగి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వృద్ధురాలు జయమ్మ, ఆమె కుమారుడు దత్తాత్రేయరెడ్డిలు తమపై అక్రమంగా కేసు పెట్టారని డీఎస్పీ దృష్టికి తీసుకువెళ్లారు. మమ్మల్నే దూషించి మాపైనే కేసు పెట్టారని తెలిపారు. ఈ విషయంపై డీఎస్పీని వివరణ కోరగా..గ్రామంలో వివరాలు సేకరించామని తెలిపారు.

రీ సర్వే పక్కాగా నిర్వహించాలి



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కొండపి: తప్పులు లేకుండా, ఎలాంటి అవకతవకలు జరగకుండా రీ సర్వే నిర్వహించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. మండలంలో సీఏబి కండ్రికలో జరుగుతున్న రీసర్వేను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడి రీసర్వే ఎలా జరుగుతుందో రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమక్షంలోనే రీసర్వే నిర్వహించాలని ఎటువంటి లోపాలు, అవకతవకలు లేకుండా రీసర్వేని త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వేకు ప్రతి ఒక్క రైతు హాజరయ్యేలా నోటీసులు అందించాలని అధికారులకు సూచించారు. కోర్టు పెండింగ్‌లో ఉన్నవి తప్ప మిగిలినవన్నీ పూర్తి చేయాలన్నారు. సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీఏబి కండ్రికలో 678 ఎకరాలు ఉండగా ఇప్పటికే 437 ఎకరాలు సర్వే చేశారని, సర్వేలో 3 బృందాలు పాల్గొంటున్నాయని తహసీల్దార్ పి.మురళి కలెక్టర్‌కు వివరించారు. ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, సర్వేయర్ రాజు, రీ సర్వే డీటీ కాశయ్య, సర్వే బృందం, రైతులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామంగా పెదవెంకన్నపాలెం

పొన్నలూరు: ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద మండలంలోని పెదవెంకన్నపాలెం గ్రామం ఎంపికైంది. దీంతో శనివారం అధికారులు గ్రామంలో పర్యటించి గ్రామసభ నిర్వహించి పలు అభివృద్ధి పనులపై గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుజాత మాట్లాడుతూ మండలంలోని పెదవెంకన్నపాలెం, రాజోలుపాడు గ్రామాలను కేంద్ర ప్రభుత్వం ఆదర్శ గ్రామాలుగా ఎంపిక చేసిందన్నారు. ముఖ్యంగా రెండు గ్రామాల్లోని దళితవాడలను అభివృద్ధి చేయడానికి ముందుగా ఒక్కొక్క గ్రామానికి రూ.20 లక్షలను మంజూరు చేసిందన్నారు. రెండు గ్రామాల్లో తాగునీటి వసతి, గృహాలు, అంతర్గత రోడ్లు నిర్మాణం, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో పూర్తి స్థాయిలో



పెదవెంకన్నపాలెంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుజాత

అభివృద్ధి చేసి కేంద్ర ప్రభుత్వం దళిత ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందిస్తుందన్నారు. ఏపీఓ మాచర్ల, ఏపీఎం శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

పొన్నలూరు: సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సీఐ సోమశేఖర్ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఆయన తనిఖీ చేసి రికార్డులను, కేసుల డైరీలను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పెండింగ్ కేసులను సాధ్యమైనంత త్వరగా విచారణ చేయాలన్నారు. అలాగే లోక్ అదాలత్‌లో అనుకూలంగా ఉన్న అన్ని రకాల కేసులు పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల పోలీసులు మర్యాదగా ప్రవర్తించి నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా పేకాట, గంజాయి, గుట్కా, అక్రమ మద్యంపై ప్రత్యేక నిఘా సారించి చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు జరగకుండా రాత్రిళ్లు పోలీసుల గస్తీ



పొన్నలూరులో కేసుల డైరీని పరిశీలిస్తున్న సీఐ సోమశేఖర్

ఏర్పాటు చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందికి హెచ్చరించారు. అనంతరం పలు కేసులకు సంబంధించిన వివరాలను ఎస్సై అనుక్ సీఐకు వివరించారు.

శనగలో సస్యరక్షణ చర్యలు పాటించండి

జరుగుమల్లి(సింగరాయకొండ): శనగ పంటలో సస్యరక్షణ చర్యలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏఓ పి.యుగంధర్‌రెడ్డి అన్నారు. జరుగుమల్లి మండలంలోని చిర్రికూరపాడులో శనివారం పొలంబడి నిర్వహించారు. ఏఓ యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ శనగ విత్తనాలు నాటేటప్పుడు విత్తనశుద్ధి చేసుకుని నాటుకోవాలని, అవసరమైన మేరకు పురుగుమందుల వాడకం ఉండాలని, పంటలో మిత్ర పురుగుల ప్రాధాన్యాన్ని రైతులకు వివరించారు. ఏఏఓ



చిర్రికూరపాడులో శనగపంటను పరిశీలిస్తున్న ఏఓ యుగంధర్‌రెడ్డి

శ్రీలేఖ, గ్రామ వ్యవసాయాధికారి హరికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

పరిశ్రమలకు శ్రీకారం చుట్టి ఉద్యోగావకాశాలు కల్పించాలి

పామూరు: దొనకొండలో పారిశ్రామిక కారిడార్, కనిగిరి నియోజకవర్గంలో నిమ్జ్ ఏర్పాటుచేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతల ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, సీఎంగా చంద్రబాబు మొదటి సంతకం చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ ఇప్పటికైనా విడుదల చేసి ఖాళీగా పోస్టులను భర్తీచేసి నిరుద్యోగ



మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్

యువతను ఆదుకోవాలన్నారు. నాయకులు ప్రసాద్, మహేష్, పలువురు పాల్గొన్నారు.